వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 131
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
ఫిబ్రవరి 13, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌ను ప్రక్షాళన చేయాలి

**మంత్రి కొండా సురేఖకు జేఎన్టీయూహెచ్ జేఏసీ వినతి**





## బత్తిని సుదర్శన్ గౌడ్ కు సత్కారం

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ ను వరంగల్ వాయిస్ దినపత్రిక కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి సుదర్శన్ గౌడ్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వరంగల్ వాయిస్ దినపత్రిక ఎడిటర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వాయిస్ దినపత్రిక నెట్ వర్క్ ఇంచార్జి సామల సూర్య ప్రకాశ్, డెస్క్ ఇంచార్జి గోలి రవి ఆధ్వర్యంలో సుదర్శన్ గౌడ్ ను శాలువాలో సత్కరించి వరంగల్ వాయిస్ లో ప్రచురితమైన తన ఆర్టికల్ ను ఫ్రేమ్ రూపంలో అందించారు.

–వరంగల్ వాయిస్, హనుమకొండ

## కాంగ్రెస్ కూలడం ఖాయం

- 25మంది ఎమ్మెల్యేలు ఒక్కటయ్యారు
- ప్రభుత్వంలో అసమ్మతి పెరుగుతోంది
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



## కేసీఆర్ పాలన స్వర్ణ యుగం

**ఆయన మౌనం చంద్రబాబు, వైఎస్సార్ లకు తెలుసు**

**శాసనమండలి విపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**





# పోటెత్తిన భక్తజనం

వివరాలు 2లో..



- మినీ మేడారం జాతరకు పెరిగిన రద్దీ
- ప్రత్యేక బస్సుల్లో తరలి వస్తున్న భక్తులు
- ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులు
- అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి సీతక్క
- వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామంటూ ప్రకటన

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో నిర్వహిస్తున్న మినీ మేడారం జాతరకు భక్తులు పోటెత్తారు. ఈ నెల 12 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ జాతరలో రెండో రోజు గురువారం భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి అమ్మవార్లకు మొక్కలు చెల్లించుకున్నారు. పిల్లా, పాపలతో భక్తులు తరలి రావడంతో మేడారం గద్దెల ప్రాంతమంతా జనంతో నిండిపోయింది. ఎటు చూసినా జనమే కనిపిస్తోంది. వన దేవతలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు తరలివచ్చే భక్తులకు కావాల్సిన అన్ని వసతులు సమకూర్చినట్లు ప్రకటించారు. ఈ మినీ మేడారం జాతరను ఇప్పటికే సుమారు ఆరు లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు పేర్కొన్నారు. మరో రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అందుకు తగ్గట్లుగా జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు ప్రకటించారు.

- వరంగల్ వాయిస్, ములుగు

# పోటెత్తిన భక్త జనం







- మినీ మేడారం జాతరకు పెరిగిన రద్దీ
- ప్రత్యేక బస్సుల్లో తరలి వస్తున్న భక్తులు
- ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులు
- అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి సీతక్క
- వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామంటూ ప్రకటన

**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణలో గిరిజనుల అతి పెద్ద పండుగ మేడారం జాతర. ఈ జాతర రెండు సంవత్సరాలకొకసారి ఘనంగా నిర్వహిస్తారు. అయితే ఈ జాతరకు ఏటేటా భక్తుల రద్దీ పెరుగుతోంది. అంతేకాదు మినీ జాతరకు సైతం భక్తులు పోటెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో మాఘశుద్ధ పౌర్ణమి రోజైన ఫిబ్రవరి 12న ప్రారంభమైన మినీ మేడారం జాతర ఈ నెల 15వరకు కొనసాగనుంది. అందులో భాగంగా తొలిరోజు బుధవారం లక్షలాది మంది భక్తులు తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మినీ జాతర నిర్వహణకు వారం రోజుల ముందే ఆదివాసీల ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు..

మేడారం సమ్మక్క–సారలమ్మలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వన దేవతల ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. గురువారం ఉదయమే మేడారం చేరుకున్న మంత్రికి స్థానిక పూజారులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా తాగు నీరు, క్యూ లైన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు జాతరపై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని వెల్లడించారు. 2026లో నిర్వహించనున్న మేడారం మహా జాతరకు ఇప్పటికే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని మంత్రి ప్రకటించారు. దీని అనుగుణంగా మేడారంలో శాశ్వత ఏర్పాట్లు చేయనున్నామన్నారు.

## తరలి వస్తున్న భక్తులు..

మినీ మేడారం సందర్భంగా సమ్మక్క–సారలమ్మలను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే మినీ మేడారం జాతరను ఇప్పటికే సుమారు ఆరు లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని మంత్రి సీతక్క వెల్లడించారు. మరో రెండు రోజుల పాటు సాగనున్న జాతరలో నాలుగు నుంచి ఐదు లక్షలమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునే అవకాశం ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఇప్పటికే ప్రత్యేక బస్ సౌకర్యం కల్పించిందన్నారు. మంత్రి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడుతున్న మేడారం



**వరంగల్ వాయిస్, ములుగు :** మినీ మేడారం జాతర సందర్భంగా గురువారం సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటికిటలాడాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులను గద్దెలపైకి అనుమతించడంతో భక్తుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ముందస్తు ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు. మినీ మేడారం జాతర సందర్భంగా ఈ నెల 12 నుంచి మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి వనదేవతలను దర్శించుకుంటున్నారు. భక్తులకోసం మేడారంలో చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు గద్దెల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక మ్యాట్లను పరిచారు. జంపన్న వాగులో నీటి ప్రవాహం లేకున్నప్పటికీ భక్తులు పుణ్యా స్నానాలు ఆచరించడానికి వీలుగా ప్రత్యేక నల్లాలు అమర్చారు. మహిళలు బట్టలు మార్చుకోవడానికి వీలుగా ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. మేడారం గ్రామానికి నాలుగు దిక్కుల దాదాపు మూడు కిలోమీటర్ల వరకు నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు చేపట్టారు. అదే విధంగా గద్దెల ప్రాంతంలో తొక్కేసిసలాట జరగకుండా భక్తులకు సూచనలు చేస్తున్నారు. మినీ జాతర సందర్భంగా మేడారంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.5.30 కోట్లు కేటాయించగా, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లోని సమ్మక్క–సారలమ్మల జాతరకు లక్షల రూపాయల నిధులు కేటాయించి వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేశారు.



# కేసీఆర్ పాలన స్వర్ణ యుగం



- ఆయన మౌనం చంద్రబాబు, వైఎస్సార్ కు తెలుసు
- శాసనమండలి విపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేసీఆర్ పాలనను స్వర్ణ యుగంగా పోల్చవచ్చని శాసనమండలి విపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆయన మౌనం మాజీ ముఖ్యమంత్రులు వైఎస్సార్, చంద్రబాబు నాయుడికి తెలుసన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నాయకుల విస్తృతస్థాయి సమావేశాన్ని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. సంవత్సర కాలంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీల కోసం నిబద్ధతతో ఆలోచనలు చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. బీసీల అభ్యున్నతి, రాజకీయ ప్రాతినిధ్యం గురించి కేసీఆర్ హయాంలో తనతోపాటు వినయ్, బీఆర్ఎస్ బృందం తమిళనాడులో జరుగుతున్న బీసీ రిజర్వేషన్లను అధ్యయనం చేసిందని గుర్తు చేశారు. అమలు కాని అనేక హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పాలించడం లేదన్నారు. బీసీలకు కుల గణన, 42 శాతం రిజర్వేషన్ పై చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, నెరవేర్చలేదన్నారు. లెక్కలు తప్పుగా చూపడంతో బీసీలకు కేంద్రం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాల్లో కోత విధిస్తుందన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధుల్లో అన్యాయం జరుగుతోందన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ లగచర్ల రైతుల భూములు చౌకగా గుంజుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అందుకే రైతుల తరపున బీఆర్ఎస్ పోరాడి విజయం సాధించిందన్నారు. అదే విధంగా నేడు అన్యాయానికి గురవుతున్న బీసీలకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. అధికారంలోకి రానున్నది గాలాబీ పార్టీ అని మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, మేకల బాబురావు, కేశవ బోయిన అరుణా శ్రవణ్ కుమార్, వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నయీముద్దీన్, సుంచు కృష్ణ, షఫీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట స్టేషన్ లో సీపీ తనిఖీ

**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది, ఇన్ స్పెక్టర్ కార్యాలయాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసులపై ఆరా తీశారు. నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఇన్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.



3
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, ఫిబ్రవరి 13, 2025

# రాజకీయ విలువలను కోల్పోయిన పాలక పార్టీలు

- త్యాగాల పునాదులపైనే కష్టజీవుల రాజ్యం
- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టించి స్వార్థపూరిత విధానాలతో అధికారమే పరమావధిగా రాజకీయ విలువలను కోల్పోయి పాలక పార్టీలు ప్రజలను కష్టాలపాలు చేస్తున్నాయని, ఈ క్రమంలో త్యాగాల పునాదులపై కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించేందుకు ఎర్రజెండా కార్యకర్తలు కృషి చేయాలని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసీపీఐ (యూ) ఎస్ఆర్ఆర్ తోట ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన గురువారం స్థానిక పరపతి సంఘంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ శక్తుల ఆస్తులు లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుండగా శ్రమజీవుల నిత్యవసరాలు మాత్రం తీరటం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల బడ్జెట్ లు ప్రవేశపెట్టిన సగటు మనిషికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, బడాబాబులకు మాత్రం సబ్సిడీలు, రాయితీలు, మాఫీలు చేస్తున్నారని కష్టానికి తగిన ప్రతిఫలం కనీస అవసరాల ఏర్పాటు అందరి ద్రాక్ష గానే మిగిలిందని, ఈ క్రమంలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు ప్రజలకు అండగా పోరాటాలు చేసినప్పటికీ పార్లమెంటరీ రంగంలో ఓట్లు సీట్లు రాకపోవడంతో బలహీన పడ్డట్లు దోపిడి పాలకవర్గాలు తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయని కానీ, కమ్యూనిస్టులు ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాయన్నారు. ఆ దిశలో ఎంసీపీఐయూ త్యాగాల పునాదులపై అమరుల ఆశయాలను పుణికి పుచ్చుకొని విలువలతో కూడిన రాజకీయాలను ప్రజా పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. వరంగల్ నగర సమస్యలపై పార్టీ కార్యకర్తలు ప్రజలను సమీకరించి ఎక్కడికి అక్కడ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ అమరుడైన కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈనెల 14 నుంచి 21 వరకు భూమి–ఇండ్లు–ఇళ్ల స్థలాలు–ప్రభుత్వ విధానాలు–మన కర్తవ్యం అనే అంశంపై సదస్సులు, సెమినార్లు రౌండ్ సమావేశాలు నిర్వహించాలని కోరారు. అనంతరం కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడో వర్ధంతి ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, ఎస్ఆర్ఆర్ తోట ఏరియా కార్యదర్శి ఐతం నాగేష్, నాయకులు కొమ్ముని రాజేందర్, శీను, దొంత మార్కండేయ, మాలి ప్రభాకర్, అప్పన్నపూర నరసయ్య, రాయినేని ఐలయ్య, జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు చేయండి

◆ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు రెండు బాక్సులు, ప్రతి రూట్ కు రెండు బస్సులను సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ రోజున పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఇతర నోడల్ అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# వరంగల్ సినిమా హబ్ కారిడార్ ను ఏర్పాటు చేయాలి

➲ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గడ్డం సుధాకార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ జిల్లా కేంద్రంగా అదనపు నూతన సినిమా హబ్ కారిడార్ ను ఏర్పాటు చేయడం ఎంతో అత్యవసర అంశంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సకల కళా సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం సుధాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు సినిమాకు సమాంతరంగా తెలంగాణ మూలాలున్న తెలంగాణ ప్రాంతీయ సినిమా రూపొందడంలో తెలంగాణ రాష్ట్రంలో ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ తో పాటు 24 క్రాఫ్ట్స్ విభాగాలలో కనీస మౌలిక సదుపాయాలతో కావలిసిన సంస్థలు తెలంగాణ రెండవ రాజధానిగా భావిస్తున్న వరంగల్ లో ఏర్పాటు చేయాలన్నారు. ధనార్జనే ధ్యేయంగా లాభాల లావాదేవీల కోసమే సినిమా అనే భావనతో ఆంధ్ర పెత్తందార్లు వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. పాలకుల నాడు నేడు స్వయం రాష్ట్రంలో కూడా తెలంగాణ సినిమా పరిశ్రమకు పాలసీ ప్రకటించక పోవడంపై మండిపడ్డారు. ఉమ్మడి రాజధాని గా హైదరాబాద్ 10 ఏండ్ల గడువు ముగిసి సంవత్సరం దాటినా నేటికి ఇంకా పాలకులు తెలంగాణ ప్రజల స్వీయ రాష్ట్రంలో ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కులను కాపాడటంలో విఫలమైనారని భావించాలన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర సినిమా కొత్త పాలసీని ప్రకటించాలని కోరారు. తెలంగాణ సినీ పరి శ్రమను అభివృద్ధి చేయటానికి తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేష న్ సంస్థను సమూల ప్రక్షాళన చేయాలన్నారు. ఒక ఐఏఎస్ అధికారితో పాటు ఖాళీగా ఉన్న ఆరు డైరెక్టర్స్ నియామకాలు తెలంగాణ రాష్ట్ర సినిమా ఇండస్ట్రీలో అనుభవజ్ఞులైన వారితో భర్తీ చేయాలని, కొత్త సినిమా టైటిల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ బాధ్యత ప్రవైట్ ఫిల్మ్ చాంబర్స్ సంస్థల వద్ద కాకుండా టీఎఫ్ డీసీ ప్రభు త్వ సంస్థ ఆధీనంలో ఉండాలని,తెలంగాణ సెన్సార్ బోర్డు పని తీరుచట్టాలకు అనుగుణంగా ఉండాలని, అవినీతికి, బంధు ప్రీతికి, ప్రాంతీ య వివక్షతకు తావు లేకుండా నిష్పక్షపాతం గా అధికారుల వ్యవహారం ఉండేలా చర్య లు తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా సినిమా, టీవీ, జానపద సాహిత్య, సంగీత, నృత్య, నాటక కళాకారుల ఐక్య వేదిక నుంచి డిమాండ్ చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశాలు ఈ నెలలో రెండు సార్లు జరిగాయని, మొదటి సమావేశం రత్న హోటల్ లో, రెండవ సమావేశం పద్మశాలి కమ్యూటీ హాల్ లో జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో సామల గణేష్, ఆడెపు రవీందర్, టీవీ అశోక్, విప్పానపెల్లి రవీందర్, పోలేపాక యాదగిరి, ప్రసాద్, లింగాల ఇమ్మాన్యేల్, కళా రాజేశ్వరరావు, ఆలేటి శ్యామ్, జడల శివ, నాజీర్, సీతలా రాఘవేందర్, సాగర్, బుల్లెట్ వెంకన్న, వైద్యుల రజిత రెడ్డి, ఆకుతోట అశోక్, మధుసూదన్, శ్రీమన్నారాయణ, పాలేటి రాజు, వెన్నమల్ల వెంకటేష్, సుదమాల అశోక్, జన్ను శివ, ఈశ్వర్ ప్రసాద్, గజ్జి దినకర్, అంజలి, బేడిదే వీరన్న, నిరంజన్, బిర్రు సురేందర్, గబ్బట కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినిమా, టీవీ, జానపద సాహిత్య, సంగీత, నృత్య, నాటక కళాకారుల ఐక్య వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ గా గడ్డం సుధాకర్ ను నియమిచారు. భవిష్యత్తు లో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఉన్న కళాకారులతో ఒక్క సినిమా ప్రారంభం కానున్నట్లు కన్వీనర్ గడ్డం సుధాకర్ తెలిపారు. పూర్తిగా హాస్య భరిత చిత్రమని మొట్ట మొదటి వరంగల్ సినిమాగా చెప్పుకునేలాగా ఈ సినిమా ఉంటుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆసక్తి ఉన్న కళాకారులు ఫోన్ నెంబర్ గడ్డం సుధాకర్ కన్వీనర్ 9603050588లో సంప్రదించాలని కోరారు.

# నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపునకు కేయూ టీం ఎంపిక




**వరంగల్ వాయిస్, కేయూ :** కేరళ లోని పాలక్కాడ్, లీడ్ కాలేజీ అఫ్ మానేజ్మెంట్, తిరువనంతపురం జాతీయ సేవ పథకం రీజియన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఫిబ్రవరి 15 నుంచి 21 మధ్య జరుగు నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు కు కాకతీయ విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీకి చెందిన జాబు శ్రీజ, జి.ప్రతాప్, జి.వికాస్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీకి చెందిన షేక్ యాకుబ్, వరంగల్ కిట్స్ కాలేజీకి చెందిన పి.శ్రేష్ఠ, హనుమకొండ పింగిలి కాలేజీకి చెందిన ఎ.వినిలా, ఖమ్మం కాకతీయ మహిళా డిగ్రీ కాలేజీకి చెందిన జి.నిఖిత, హనుమకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజీకి చెందిన జే.లలితా కుమారి, హనుమకొండ కాకతీయ డిగ్రీ కాలేజీకి చెందిన బి.శివ కుమార్, వరంగల్ లాల్ బహదూర్ కాలేజీకి చెందిన రావుల శ్రీధర్ ఉనట్లు, వీరికి కాంటింజెంట్ లీడర్ గా హనుమకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజీకి చెందిన జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ ఎ.రజని కుమార్ వ్యవహరిస్తారని, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అభినందించినట్లు ఆచార్య ఈసం నారాయణ తెలిపారు.


# పొగ, దుమ్ము వ్యాపించకుండా చర్యలు

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

మడికొండ డంపింగ్ యార్డులో క్షేత్రస్థాయి పరిశీలన



**వరంగల్ వాయిస్, మడికొండ :** మడికొండ డంపింగ్ యార్డు నుంచి దుమ్ము, ధూళి వ్యాపించకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. గురువారం బల్దియా అధికారులు, స్థానికులతో కలిసి రాంపూర్ లోని డంపింగ్ యార్డ్ లో కమిషనర్ పర్యటించి దుమ్ము, ధూళి, పొగ రావడానికి గల కారణాలు, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డులో అంతర్గత చర్యల వల్ల మంట ఏర్పడినట్లయితే అట్టి చెత్తను డంప్ నుంచి వేరు చేయాలని, నిత్యం మంటలను ఆర్పేందుకు వీలుగా మూడు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నీటి కొరత రాకుండా అక్కడే నీటి సంపుల ఏర్పాటు ఉండే విధంగా చూడాలన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే 12 ఎకరాల్లో బయో మైనింగ్ పూర్తయినందున అక్కడి నుంచి ఆర్ డీఎఫ్, ఇతర వ్యర్థాలు త్వరితంగా తరలించి అట్టి భూమిని బల్దియాకు అందజేయాలన్నారు. ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగే యూకలిప్టస్ వంటి మొక్కలను నాటి ఈ ప్రాంతంలో పచ్చదనం ఉట్టిపడేలా సుందరీకరించాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డు ప్రాంతంలో గల షెడ్ లో కంపోస్టును తయారు చేసేలా చూడాలని ఆదేశించారు. డంపు యార్డ్ యందు గల కాలువను పరిశీలించిన కమిషనర్ దాని ఔట్ లెట్ ఎటువైపు ఉందో పరిశీలించి అక్కడి నుంచి వచ్చే నీరు కాలుష్యానికి గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, హెచ్ఓ రమేష్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు మహేందర్, సంతోష్, డీఈ సారంగం, ఏఈలు రామన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారంలో దొంగల బీభత్సం

## పట్టుకున్న పోలీసులు



**వరంగల్ వాయిస్, ములుగు :** మినీ మేడారం జాతరలో దొంగలు బీభత్సం సృష్టించారు. సమ్మక్క తల్లికి మొక్కులు చెల్లించేందుకు గద్దె మీదికి వచ్చిన మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తి నాలుగు తులాల పుస్తెలతాడు దొంగిలించాడు. ఈ క్రమంలో గద్దెలపై విధులు నిర్వహిస్తున్న సీసీఎస్ క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ గాలి రాజ్ కుమార్ యాదవ్, మధులు వెంటనే అప్రమత్తమై దొంగను పట్టుకున్నారు. వివరాల్లోకి వెలితే.. పర్వతగిరి మండలం రోల్కల్ గ్రామానికి చెందిన సోల్తి పుష్పమ్మ గురువారం కుటుంబ సమేతంగా మేడారం వచ్చింది. తల్లిని దర్శించుకునేందుకు వచ్చిన క్రమంలో ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడు చోరికి గురైంది. విషయం తెలుసుకున్న పోలీసులు దొంగలను పట్టుకొని కేసు నమోదు చేశారు. పుష్పమ్మ మంగళసూత్రాన్ని పోలీసు ఉన్నాతాధికారుల సమక్షంలో ఆమె కుటుంబ సభ్యుల ముందు అందించారు. విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న కానిస్టేబుల్ రాజ్ కుమార్, మధులను ఉన్నతాధికారులు అభినందించారు.

# 'మూర్ఛ'పై అవగాహన




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** లయన్ స్టిక్ ఇయర్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్ సందర్భంగా టీచర్స్ లయన్స్ క్లబ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో గురువారం ఏపీలేప్సి (మూర్చ వ్యాధి)పై దాట్ల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. టీచర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ప్రపంచ ఏపీలేప్సి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మూర్చ వ్యాధి సమస్యలు, దాని నివారణ మార్గంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన, వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డీ వార్మింగ్ డేపై అవగాహన, వివిధ ఆరోగ్య సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెళిదే సురేష్ కుమార్, స్థానిక వైద్య సిబ్బంది కమల, మణెమ్మ, కవిత, కృపమ్మ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం ఎడ్లపల్లి గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి షిర్డీ సాయిబాబా భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహాల మధ్య బాబా పల్లకిని సాయి భక్తులు భుజాన వేసుకుని పల్లకీ సేవను ఘనంగా చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నాకు పబ్లిసిటీతో పనిలేదు

- నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తా
- ఐక్యత పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజా క్షేత్రంలో ప్రజలచేత ఎన్నికైన తనకు పబ్లిసిటీతో పనిలేదని, ప్రజల అవసరాలు, అభివృద్ధి ముఖ్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ రెవెన్యూ కాలనీ, లోటస్ కాలనీ, ప్రకాశ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీలలో ఆయన నడుచుకుంటూ పర్యటించారు. డివిజన్ లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అత్యవసరంగా ఉన్న కాలనీలలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణాల వీలైనంత త్వరగాతిన పనులను ప్రారంభిస్తానన్నారు. ప్రకాష్ రెడ్డి పేటలో స్థానిక మహిళలు విద్యుత్తు స్థంభం సమస్య ఉందని తెలుపగా అధికారుల దృష్టికి తక్షణమే తిసుకువెళ్ళాలని స్థానిక నాయకులకు సూచించారు. ఇందిరమ్మ కాలానీలో గడిచిన పదేళ్లలో కేవలం కాలనీ పేరు చూసి పట్టించుకున్న నేతలు లేరని వాపోయారు. ఎమ్మెల్యే వేంటనే స్థానికంగా కావాల్సిన పనులను అంచనాలు వేసి తీసుకురావాలని నేతలకు తెలిపారు. అనంతరం స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశామయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలుకు అందరూ కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకర్తల బాగోగులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ నాయకులు చూసుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు డివిజన్ లలో ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. డివిజన్ లలో నాయకులు ఐక్యతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్, నాయకులు రఘుపాల్ రెడ్డి, రాజు, కరణ్, ఎంఏ సమద్, సతీష్, నాగరాజు దితరులు పాల్గొన్నారు.





# యువత క్రీడల్లో రాణించాలి

➲ కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ మమతా నాగరాజు



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** యువత క్రీడలో రాణించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రెవెల్లి మమత నాగరాజు అన్నారు. కాళేశ్వరంలో బందల రాజేశ్వరి జ్ఞాపకార్థం జరుగుతున్న క్రికెట్ పోటీలను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం అన్నారం, కాళేశ్వరం క్రికెట్ టీమ్ సభ్యులతో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. రాజకీయాల్లో కూడా యువత చురుకుగా పాల్గొనాలన్నారు. యువత లేనిదే దేశం లేదన్న విషయాన్ని మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మెంగాని అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, నాయకులు సత్యనారాయణ, మధుసూదన్, మాజీ ఆలయ ధర్మకర్త అడప సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రౌతు మనోహర్ ఆశయ సాధనకు ఉద్యమించాలి

- ఆయన చిత్రపటానికి సీపీఎం నేతల ఘన నివాళి



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రైతు మనోహర్ జీవితం నేటికీ ఆదర్శమని, ఆయన ఆశయ స్ఫూర్తి కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరకాలలోని సీపీఎం నేత రౌతు మనోహర్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం, స్థూపానికి ఆయన సతీమణి, కుమారులు, రౌతు శ్రీరామ్, రమేష్, అజయ్, సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. పరకాల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడడంలో మనోహర్ కృషి ఎనలేనిదని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందించే గుణం అయనదని, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మనోహర్ ఆశయ స్ఫూర్తితో నేటి యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జీవనంలో ఆదర్శం మరణంలో ఆదర్శంగా నిలిచిన మనోహర్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకున్నా ఆయన కోరుకున్న నవ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు వ్యాపారమైన నేటి రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండా కోసం పాటుపడిన రౌతు మనోహర్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడమే మనోహర్ కు నిజమైన నివాళి అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి.తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ లు దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి సాయి తేజ, ప్రజా సంఘాల నాయకులు బి.సంపత్, ఆదం, కృష్ణంరాజు, సర్వేశం పాల్గొన్నారు.

# నాగులమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కొయ్యూరు సమీపంలోని నాగులమ్మ ఆలయానికి గురువారం భక్తులు పోటెత్తారు. మిని మేడారం జాతరను పురస్కరించుకొని జరిగే ఈ జాతరకు భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వచ్చి నాగులమ్మని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులు ముందుగా నాగులమ్మని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. నాగులమ్మని దర్శించుకున్న అనంతరం లక్ష్మీ దేవరతో పాటు సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకుంటారు. మొక్కులు చెల్లించిన అనంతరం భక్తులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో సమీపంలోని అటవీ ప్రాంతంలో కోళ్లు, మేకలతో





విందు చేసుకుంటారు. అత్యంత వైభవంగా జరిగే ఈ జాతరకు తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఏఎమ్మార్ ఆధ్వర్యంలో భక్తులకు లైటింగ్, తాగునీరు, పులిహోర ప్రసాదం ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో అవసరం కోసం జాతర ఆవరణలో 108 వాహనాన్ని అందుబాటులో ఉంచారు. భారీగా భక్తుల రాకతో జాతర పరిసరాలు కిక్కిరిసి పోయాయి. జాతరకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నాగులమ్మ ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

## సఖి అవగాహన సదస్సు

**వరంగల్ వాయిస్, కుమార్ పల్లి :** హనుమకొండ కొత్తూరు జెండా కుమార్ పల్లి అంగన్వాడి సెంటర్ లో గురువారం సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి ముఖ్య ఉద్దేశాలు, అందించు సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ డివి కౌన్సిలర్ పావని పాల్గొని సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలు, అందించిన సేవలను వివరించారు. చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. సమస్య ఉన్నప్పుడు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్181, చైల్డ్ లైన్ నెంబర్ 1098కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందన్నారు. అదేవిధంగా 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించబడుతుందని చెప్పారు. ఈ సదస్సులో కేస్ వర్కర్ భారతి, అంగన్వాడీ టీచర్ హేమలత మేడం, మంజుల వాణి, సిరిన్, ఫాతిమా పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో వరంగల్ విద్యార్థుల ప్రభంజనం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 11, 12 వ తేదీలలో హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో జరిగినటువంటి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పూర్వ వరంగల్ జిల్లా నుంచి వివిధ క్రీడలు వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, షటిల్, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోస్, జంప్స్ లో వరంగల్ నుంచి వివిధ పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు, బాలురు, బాలికల విభాగంలో ఖో–ఖో, షటిల్ (సింగిల్ అండ్ డబుల్స్ ), టేబుల్ టెన్నిస్ (సింగల్ అండ్ డబుల్స్), చెస్ విభాగంలో పాల్గొని ప్రథమ బహుమతిని పొంది రాష్ట్ర స్థాయిలో ఓవరాల్ ఛాంపియన్ గా రావడం వరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇది వరుసగా 4వ సంవత్సరం. కాబట్టి, గెలుపొందిన విద్యార్థులను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా.బైరి ప్రభాకర్, వివిధ విభాగ అధిపతులు, ఆచార్యులు అభినందించారు. అలాగే లెక్చరర్స్ టి.శ్రీనివాస్ రావు, బి.సంపత్ పీడీ (ఐ/సీ) ఇంచార్జిలుగా ఇలా వరుసగా రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో రాణించడం అభినందనీయమని వారిని ఘనంగాసత్కరించారు.

# అన్నదాతలకు అందని భరోసా

### ➲ రైతు సంఘం నాయకుడు కిషన్ రావు

**వరంగల్ వాయిస్, నడికూడ :** పంట పెట్టుబడి సహాయం కోసం ప్రభుత్వం అందించే "రైతు భరోసా" కోసం రైతన్నలకు ఎదురుచూపులు తప్పడం లేదనీ బీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా సక్రమంగా అందించిన దాఖలాలు కనబడడం లేదని చెప్పారు. రైతులకు నూతన సంవత్సరం కానుకగా" రైతు భరోసా" అందిస్తాం, సంక్రాంతికి అన్నదాతలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్, రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లోకి జనవరి 26న జెండా వందనం రోజున రైతుల ఖాతాలో అంటూ రైతు భరోసా డబ్బులు పడతాయంటూ ఊరించిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు.. రైతులు ఎంతో మురిసిపోయారని తెలిపారు. ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న అన్నదాతలకు పంట పెట్టుబడి సహాయం అందించడంలో సర్కారు పూర్తిగా విఫలమైందని వెల్లడించారు. పంటల కోసం రైతులు ఎవరి వద్దకు వెళ్లి అప్పులు తెచ్చుకోకుండా ప్రభుత్వమే రైతులకు పెట్టుబడి సహాయం అందించి ఆదుకోవాలనే ఆలోచన నుండి పుట్టిన "రైతు బంధు" సహాయం గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో రైతు బంధు సహాయం రోహిణి కార్తి రాగానే వానకాలం డబ్బులు, డిసెంబర్ మొదటి వారంలో యాసింగి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసేవారనీ గుర్తుచేశారు. వారం 15 రోజుల్లో ఆన్ లైన్ పాసుబుక్కులు ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు సహాయం అందించేవారని వివరించారు. ఇప్పుడు ఎప్పుడో కానీ అన్నదాతల ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేసిన విషయం తెలియడం లేదన్నారు. ఆశతో రైతులు ప్రస్తుతం బ్యాంకు చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు.



రైతు భరోసా అంటేనే ఆశ లేకుండా పోతుందదని, పంట పెట్టుబడి సహాయం కోసం మూలకు మొఖం పెట్టి చూడవలసిన పరిస్థితులు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ స్పష్టం చేశారు. పంట పెట్టుబడి సహాయాన్ని ఇప్పుడు ఇస్తే ఎకరానికి రూ.10000, మా ప్రభుత్వం వస్తే పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.15000 పెంచి అందిస్తానని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. రైతు భరోసా డబ్బులు ఉంటే అన్నదాతలకు ప్రభుత్వంపై ఆశ లేకుండా పోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాట్లు వేసి రెండు నెలలు అయినా ప్రభుత్వం ఇంతవరకు పెట్టుబడి సహాయం అందలేదని, అందరికీ సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కిషన్ రావు కోరారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి



**వరంగల్ వాయిస్, నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన ఈమె గొప్ప స్వాతంత్ర సమరయోధురాలని, కవయిత్రి అని, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ సభలకు తొలి మహిళా అధ్యక్షురాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, బత్తుల రవీందర్, కంచ రాజు కుమార్, అంగన్వాడీ టీచర్ నందిపాటి సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రాయింగ్ పోటీలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 21న జరిగే మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా ఈ నెల 16 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. "మాతృభాష దినోత్సవం" అంశంతో అకాడమీ ప్రతి నెల నిర్వహిస్తున్న చిత్ర కళా పోటీల్లో భాగంగా 19వ డ్రాయింగ్ పోటీని నాలుగు విభాగాల వారీగా ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో నిర్వహిస్తున్నట్లుగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు, సర్టిఫికెట్లు, ప్రతి విభాగంలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని ఆమె తెలిపారు. వివరాలకు 8143643337లో సంప్రదించాలని సూచించారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత




**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బస్కె లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తెలుసుకున్న ఛత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మంగ రాజు, సముద్రాల రవి, అర్షం భిక్షపతి, మధు, గుడుకుంట్ల రమేష్, సునీల్, గోవిందు, అఖిల్, రాజు, బస్కె మొగిలి, మృతుని కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### హాజరైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి సహిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి సహకరిస్తానని, పరకాల నియోజకవర్గం ప్రజలపైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, ఫిబ్రవరి 13, 2025

# ఇసుక అక్రమ రవాణాపై నిరంతర పర్యవేక్షణ

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్



**వరంగల్ వాయిస్, ములుగు :** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశించారు. గురువారం ఆయన ములుగు జిల్లాలోని మంగపేట పరిధిలో గల రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించారు. క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో, ఏటూరు నాగారం సీఐ శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి, సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** జనగామ జిల్లా (మాజీ) జాగృతి అధ్యక్షుడు పసునూరి మురళి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ ఎడ్ల దుర్గాప్రసాద్ ఆమెకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో కార్యకర్తలపై జరుగుతున్నదాడులు, సమస్యలను కవిత దృష్టికి తీసుకెళ్లారు. కవిత మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, కార్యకర్తలకు అండగా ఉంటానని, రానున్నది మన ప్రభుత్వమే అని ఓపికతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సొనబోయేన నాగరాజు, ప్యరపు నవీన్, ప్రనేయి అతిక్ పాషా, యాకూబ్ పాషా ఉన్నారు.

# అక్రమ ఇసుకపై పోలీసుల దృష్టి

## జాతీయ రహదారులపై చెక్ పోస్ట్ ఏర్పాటు

## డీసీపీ రాజమహేంద్ర నాయక్



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** అక్రమంగా ఇసుకను తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులకు చెప్పడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు చర్యలో భాగంగా ఇసుక రవాణా అడ్డుకట్ట వేయడానికి రఘునాథపల్లి టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. దీన్ని గురువారం డీసీపీ రాజమహేంద్ర నాయక్ ప్రారంభించారు. స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ, రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్ సీఐలు శ్రీనివాస్ రెడ్డి, వేణు,ఎస్సై డి.నరేష్ యాదవ్, ఏఎస్సై కట్టమల్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులగణన తప్పుల తడక



- అది చిత్తు కాగితంతో సమానం
- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన తప్పుల తడక అని, అది చిత్తు కాగితంతో సమానమని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆరోపించారు. బీసీలపై కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమన్నారు. రీ సర్వే పేరుతో మరోమారు బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బీసీకులాల వేదిక కామారెడ్డి బీసీ డిక్లరేషన్, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలపై గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతూ కులగనన సర్వేలో బీసీల జనాభాను ఐదున్నర శాతం తక్కువగా చూపించి బలహీన వర్గాల గొంతు కోయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలిపిస్తామనే హామీని కాంగ్రెస్ తుంగలో తొక్కిందన్నారు. ఈ కులగణన తప్పుల తడక అన్నారు. ఈ నివేదిక చిత్తు కాగితంతో సమానమన్నారు. కులగణన చివరి నివేదికలో 22 లక్షల మంది లేనట్టుగా చూపడం దారుణం అన్నారు. బీసీలకు రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో బీసీలంతా ఏకమై రేవంత్ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మీ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లననే ఇదొక చిత్తు కాగితం సర్వే అరంరాకరని గుర్తు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ను కాంగ్రెస్ వాళ్లే తూట్లు పొడిచారన్నారు. వాడ వాడకు హన్మంతుడి గుడి ఏ విధంగా ఉందో అదే విధంగా బీసీలకు కూడా అడుగు అడుగునా కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించాడన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏ ఎన్నిక జరిగినా బీసీలకే ఎక్కువ స్థానాలు కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి బుటకపు సర్వేలు, అబద్ధపు మాటలు చెపుతూ ప్రజలను అరిగోస పెడుతోందన్నారు. వరంగల్ తూర్పులో ఉన్న ప్రతి బీసీ బిడ్డకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని తెలిసేలా ఒక నోట్ తయారు చేసి పంపిస్తామన్నారు. ఈ మోసం ప్రతి బీసీ బిడ్డకూ తెలిసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా పోలటేను అభినందించిన కేయూ వీసీ



**వరంగల్ వాయిస్, కేయూ :** మేధో సంపత్తి హక్కులు (IPR)లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ ఐపీఆర్ సెల్ నుంచి ఫార్మసీ అధ్యాపకులు, ఆచార్య ఎన్. ప్రసాద్, ఫార్మసీ విభాగ పరిశోధకురాలు దుర్గా పోలటే సారధ్యంలో "aco crystal to increase the bioavailability of curcumin and the preparation method thereof" అనే అంశంపై పేటెంట్ పొందినట్లు యూనివర్సిటీ కే దక్కుతుందని కాకతీయ యూనివర్సిటీ ఐపీఆర్ సెల్ సంచాలకులు ఆచార్య ఎన్ ప్రసాద్ తెలిపారు. దీనికి సంబంధించిన పేటెంట్ సర్టిఫికెట్, న్యూఢిల్లీ కంట్రోల్ అఫ్ పేటెంట్స్, ఇండియన్ పేటెంట్ ఆఫీస్ నుంచి అందినట్టు, దీని కాల వ్యవధి 20 సంవత్సరాలకు ఉనట్లు, భవిష్యత్ లో దీనికి సంబందించిన హక్కులు "కాకతీయ యూనివర్సిటీ పేటెంట్"గా యూనివర్సిటీ కే దక్కుతుందని ఆచార్య ప్రసాద్ పేర్కొన్నారు. ఆచార్య ఎన్. ప్రసాద్, ఫార్మసీ విభాగ పరిశోధకురాలు దుర్గా పోలటేలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అభినందించారు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# విజేతలకు బహుమతులు పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** "దీవెన" ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం- అనర్థాలపై ఉపన్యాసం, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విజేతలకు వరంగల్ జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి డాక్టర్ రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ బహుమతులను ప్రదానం చేశారు. దీవెన ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్, ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి, వ్యవస్థాపక సభ్యులు జ్యోతిలక్ష్మి, పిన్నింటి బాలాజీ రావు నేతృత్వంలో ఆన్ లైన్ వేదికగా ఈ పోటీలను నిర్వహించారు. ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి బి.శ్రీజ (చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), ద్వితీయ బహుమతి కె.హాసిని (దుగ్గొండి మండలం నాచినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), తృతీయ బహుమతి ప్రవీణ్ (నెక్కొండ మండలం పెద్ద కోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), చిత్రలేఖన పోటీల్లో ప్రథమ బహుమతి యశ్వంత్ (దుగ్గొండి మండలం నాచినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), ద్వితీయ బహుమతి కళ్యాణ కృష్ణ (చెన్నారావు పేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), తృతీయ బహుమతి నందిని (నెక్కొండ మండలం పెద్ద కోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), కన్సోలేషన్ బహుమతి బి. నికిత (పర్వతగిరి మండలం కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల),పాటల పోటీల్లో ప్రథమ బహుమతి టి. అశ్విత (పర్వతగిరి మండలం కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), ద్వితీయ బహుమతి ఆర్. కీర్తన ( దుగ్గొండి మండలం నాచినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) గెలుపొందారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి , జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ బహుమతులను, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జడ్పీ సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో మత్తు పదార్థాల వాడకాన్ని నివారించడానికి, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకోవడానికి దీవెన ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం హర్షనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకొని, చెడు అలవాట్లకు లోను కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఉద్దేశంతో దీవెన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంగళ మురళి, వ్యవస్థాపక సభ్యులు జ్యోతిలక్ష్మి, పిన్నింటి బాలాజీ రావు వివిధ రకాల కార్యక్రమాలను సొంత ఖర్చులతో నిర్వహించడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. మున్ముందు విద్యార్థులకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామ్‌గోపాల్ వర్మ శారీ టీజర్ విడుదల



టాలీవుడ్ విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ లేటెస్ట్ మూవీ 'శారీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి–ఆర్వి ప్రొడక్షన్స్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ మూవీని పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. కాగా ఈ చిత్రం పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో భాగంగా తాజాగా ఈ రోజు 'శారీ' సినిమాకు సంబంధించిన ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ ఊహించని విధంగా చాలా త్రిల్లింగ్ గా ఉంది. అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి బాగా చూపించారు. కొంత భయంగా కూడా ఉంది. ఇక దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ 'సోషల్ మీడియాలో ఎవరెవరు ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయం పెంచుకుని, వాళ్ళ బ్యాక్ గ్రౌండ్ గాని, ఫోర్ గ్రౌండ్ గాని, ఏమి తెలియకుండా నమ్మేయడంతో, ఎదురయ్యే ప్రమాదాలు, భయంకర సంఘటనలు, మనం చాలా చాలా విన్నాం! చూసాం! ఇలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ' మూవీ' చెప్పారు. ఇక నిర్మాత రవిశంకర్ వర్మ మాట్లాడుతూ 'మా 'శారీ' చిత్రంలోని టీజర్, 'ఐ వాంట్ లవ్' అండ్ 'ఎగిరే గువ్వలాగా?' అనే రెండు లిరికల్ సాంగ్స్ విడుదల చేసాము. వాటికి సోషల్ మీడియాలో విశేష స్పందన లభించింది. ఈ రోజు ట్రైలర్ మాంగో మీడియా ద్వార తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో విడుదల చేసాము. సినిమా ఈ నెల 28న అన్ని భాషల్లో థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాం తప్పక చూడండి' అంటూ తెలిపారు.





# నా ఎనర్జీ సరిపోతుంది..

## ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో–స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు. కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలేవీ మాట్లాడుకోం. అంతా ప్రొఫెషనల్‌గా ఉంటాం. చివరిగా విక్కీ కౌశల్ అద్భుతమైన వ్యక్తి. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. వాళ్లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటూ తెలిపింది రష్మిక. మరోవైపు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్–మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్–శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో రష్మిక నటిస్తోంది.

# దబిడిదిబిడి పాట కొరియోగ్రఫీపై విమర్శలు

'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించలేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా. కానీ, పాట విడుదలయ్యాక సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శలు చూసి షాకయ్యా. కొరియోగ్రఫీని ప్రేక్షకులు తప్పుపట్టడానికి కారణం ఏమిటో అంచనా వేయడానికి కూడా సమయం లేకపోయింది. అంతా సడెన్‌గా జరిగిపోయింది. రిహార్సల్స్ చేస్తున్నప్పుడు ఇలాంటి విమర్శలు వస్తాయని మేము అస్సలు ఊహించలేదు. రిహార్సల్స్ క్లిప్స్ విడుదల చేసినప్పుడు ఎలాంటి విమర్శలు రాలేదు' అని ఊర్వశీ రౌతేలా తెలిపారు. ఏదేమైనా సోషల్‌మీడియా వేదికగా కొంతమంది కావాలని చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని అన్నారు. వివరణాత్మక విమర్శలను తాను స్వాగతిస్తానని చెప్పారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది విడుదలైంది.



# నన్ను రాజకీయాల్లోకి లాగకండి

## లైలా హీరో విశ్వక్ సేన్ పోస్ట్

'లైలా' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు పృథ్వీ చేసిన రాజకీయ వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విష్వక్ సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. అయినా 'లైలా'కు వ్యతిరేకంగా ఎక్స్ వేదికగా పోస్టులు మాత్రం ఆగడం లేదు. తాజాగా దీనిపై విష్వక్‌సేన్ మరోసారి స్పందించారు. తనను, తన సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దంటూ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా పాట పోస్టర్‌లను విష్వక్ సేన్ షేర్ చేశారు. ఈ ఫొటోలో ఉంది సోనూ మోడల్.. ఫిబ్రవరి 14న మీ ముందుకు వస్తున్నాడు' అని అన్నారు. ఇక ఎక్స్‌లో ట్రెండ్ అవుతోన్న బాయ్‌కాట్ లైలా హ్యాష్‌ట్యాగ్ గురించి మాట్లాడుతూ.. ' నేను ప్రతిసారీ తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జరిగిన దానికి నిన్న మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పాను. అతిగా ఆలోచించొద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెబుతున్నాను.. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్‌సేన్ చెప్పారు. విష్వక్‌సేన్ హీరోగా దర్శకుడు రామ్‌నారాయణ్ తెరకెక్కించిన చిత్రమే 'లైలా' ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఈసందర్భంగా ఇటీవల నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో.. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ విశేషాలు చెబుతూ 150 మేకల్లో చివరకు 11 మిగిలాయని నటుడు పృథ్వీరాజ్ చెప్పడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.



# బీసీలంతా రక్త సంబంధీకులే..!

**చరిత్రకారులు పుస్తకాలు, కులాల చరిత్ర అధ్యయనం చేసిన తర్వాత ఓబీసీ కులాల్లో ఉన్న వారంతా రక్తసంబంధీకులే అని తేల్చి చెప్పారు. 'శూద్ర జాతిలో కొంతమంది ఈనాడు తాము మాలీలమని, కుంబీలమని, కంసాలులమని, దర్జీలమని, కుమ్మర్లమని, వడ్రంగులమని, వాళ్ళ వాళ్ళ వృత్తుల ప్రాతిపదికగా గొప్పగా చెప్పకుంటూరు. వీరి పూర్వీకులు మహార్లు, మాంగులు, మాదిగలు అనబడి పిలువబడే అంటరానివారి పూర్వికులు స్వయానా తోడబుట్టిన వాళ్ళనీ, రక్త బంధువులనీ, మన వంశ పరంపర మూలాన్ని జాడతీస్తే మనది ఒకటే మూల కుటుంబమని పాపం వాళ్లకు తెలియదు'.**

**-మహాత్మ జ్యోతిరావు పూలే**

'బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలు రక్త సంబంధీకులే' అని చెప్పిన సందర్భంలో కొన్ని ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. ఆయన సందేశం సమానత్వం, బంధుత్వం, సామాజిక న్యాయంపై కేంద్రంగా ఉంటుంది. ముఖ్యంగా నా అధ్యయనంలో తేలినది ముదిరాజులు, బెస్త గంగపుత్రులు, వడ్డెర, సగర ( ఉప్పరులు) రక్తసంబంధీకులేనని అర్థం అవుతోంది. దానిని బలపరుస్తూ కొన్ని చరిత్రలను అధ్యయనం చేస్తే తెలిసిన విషయం ఏమిటంటే ముదిరాజులు చరిత్రలో రాజులుగా పరిపాలన చేయడం జరిగింది. కాలక్రమేనా వారు ఓడిపోయి సముద్ర మార్గంలో చాపలను పట్టుకుంటూ జీవనం కొనసాగించారు. అదే నేడు వారి వృత్తిగా మారింది. ఇదే మాదిరిగా బెస్త, గంగపుత్రులు కూడా రాజులుగా రాజ్యాలు పరిపాలించి కాలక్రమమైన రాజ్యాలు పోయిన తర్వాత వారి జీవనోపాధి కోసం సముద్రం లో వేట చేసి జీవనం సాగించేవారు. వడ్డెరలు చరిత్రలో రాజులుగా రాజ్యాన్ని పరిపాలించినట్టు అధ్యయనంలో తేలింది కాలక్రమంలో వారు కూడా రాజ్యాలు కోల్పోయి జీవనం సాగించేందుకు సముద్ర ప్రాంతంలో నిర్మాణాలలో భాగస్వాములు అయ్యారు. సగరులు (ఉప్పర) చరిత్రలో రాజులుగా రాజ్య పరిపాలన చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. వారు కూడా రాజ్యాలు కోల్పోయిన తర్వాత తమ జీవనోపాధిని సముద్ర మార్గంలో ఉప్పును సేకరిస్తూ వివిధ రాజ్యాల్లో అమ్ముతూ మరికొంతమంది భవన నిర్మాణాలు, సముద్ర ప్రాంతంలో రాజ్యాలను నిర్మాణాలలో పాలుపంచుకోవడం జరిగింది. అంటే సముద్రం మీద ఆధారపడి జీవించిన కులాలు ముదిరాజులు, బెస్త గంగపుత్రులు, వడ్డెర, సగరులు.

మానవ జీవనం నీరు ఎక్కడుంటే అక్కడ మొదలైంది అనేది మనకు తెలిసిన సత్యం. నాగరికత, పట్టణాలు, రాజ్యాలు, ప్రజల నివాస స్థలాలు అన్నీ కూడా నీరు ఎక్కడ ఉంటే అక్కడే ప్రారంభమయ్యేదని, నాగరికత మొదలు నీటి నుంచే ప్రారంభమైందని తెలుస్తుంది. ఆ నీటి మీద ఆధారపడి జీవించిన ఈ నాలుగు కులాలు సముద్రం మీద ఆధారపడి జీవించినవి ఆ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో వారికి లభించినటువంటి వస్తువులను వారు సేకరించి దానిని అముతూ జీవనం కొనసాగించేవారు సగరులు. వీరు నిర్మాణాలలో భాగస్వామ్యమై అద్భుతమైన కట్టడాలను చేశారని, రాతి కట్టడాల్లో నైపుణ్యతను, శిల్పాల చెక్కడంలో ఆరితేరారని చరిత్ర చెపుతోంది. ఒక రాజ్య నిర్మాణం తర్వాత మరో ప్రాంతానికి వలసలుగా వెళ్లేవారు అలా రక్తసంబంధీకులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లి తిరిగి కలుసుకోకపోవడం వల్ల వీరి మధ్య దూరాలు పెరిగాయి. అలా ఒక్కొక్కరుగా విడిపోయారు, తద్వారా ఒక్కొక్క కులంగా మారిపోవడం జరిగింది. సముద్రం మీదనే ఆధారపడి జీవించడం వల్ల ఈ నాలుగు కులాల మధ్య రక్త సంబంధాలు ఉన్నాయనేది అర్థమవుతుంది. మరొక విషయం అధ్యయనంలో తేలింది ఏందంటే కొన్ని కులాలలో ఇంటిపేర్లు ఆ కులాలలో కొంతమందికి ఉండడం దీన్ని బలపరుస్తున్నాయి. ఒకే ఇంటి పేరుతో వివిధ కులాల్లో ఉన్నాయి. మనకు అర్థమైన విషయం ఏమిటంటే మనపై ఆధిపత్యం చెలాయించిన దోపిడి కులాలు ఏవైతే ఉన్నాయో మనం ఐక్యంగా ఉంటే వారి యొక్క ఆధిపత్యం సాగదని మనల్ని విడదీసి పరిపాలన చేశారు అని అనడానికి పైన తెలిపిన విషయాలే ఉదాహరణ. ఐక్యంగా ముందుకు సాగితే మన కులాలు బలంగా ఉంటాయని తద్వారా వారి ఉనికికి ప్రమాదం జరుగుతాయని ముందే గ్రహించి మనల్ని కులాలుగా విభజించి పాలించడం ప్రారంభించారు. అలా మొదలైన కులాల విభజన ఓబీసీల్లో వేలాది కులాలుగా ఏర్పడ్డాయి. ఈ దేశ మూలవాసులు ఈ దేశంలో రాజ్యాలను ఏలిన వారే. కాలం గడుస్తున్న కొద్దీ రాజ్యాలు కోల్పోయిన వారందరు బానిసలుగా మారి, కుల వృత్తుల మీద ఆధారపడాల్సిన పరిస్థితికి ఏర్పడ్డాయి. అలా వృత్తులను కొనసాగిస్తూ ఆ వృత్తిని కులంగా మార్చినారు. ఒకసారి ఆలోచించండి మన మధ్య రక్త సంబంధాలు ఉండి ఒకే గొడుగు కింద మన కులాలు ఉండి ఉంటే దేశంలో మన జనాభా 60 శాతంపైనే ఉండేది. అప్పుడు ఈ దేశాన్ని మెజార్టీ ప్రజలైన మనం పరిపాలించే స్థానంలో ఉండేవారమని అర్థమ వుతోంది. కలిసి ఉంటే వారి చేతిలో ఉన్న అధికారం మన చేతిలోకి వస్తుందని గ్రహించి కుటిల నీతి మాలిన పనులు చేసి మనల్ని విభజించారు. ఈ దేశంలో మెజార్టీ కులాలన్నీ కూడా రక్తసంబంధీకులే అని ఈ వాదన బలపరుస్తున్నాయి. కేవలం ఇది అధ్యయనం మాత్రమే ఎవరిని నొప్పించాలనో ఏ కులాన్ని కించపరచాలనేది కాదు. ఓబీసీ కులాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉన్నది. వాటిని బలపరిచేందుకై ఈ అధ్యాయం ప్రారంభించడం జరిగింది. సంపూర్ణ అధ్యయనం తర్వాత ఇంక ఎన్ని కులాలు ఈ రక్త సంబంధాల్లో కలిసి ఉన్నారనేది మీకు భవిష్యత్తులో తెలియజేస్తానని, తప్పులు ఉంటే క్షమించాలని నా మనసులో మాట అధ్యయనంలో తెలిసిన విషయాలు మీ ముందు ప్రస్తావిస్తున్నాను. చివరిగా భారత దేశంలోని అన్ని కులాల వారి రక్త సేకరణ చేసి డీఎన్ఏ చేసి చూశారని, అందులో అన్ని కులాల డీఎన్ఏ ఒకే రకంగా ఉన్నాయని కేవలం ఒక్క వలస కులం వారి డీఎన్ఏ మాత్రం భారత దేశం మూలవాసుల డీఎన్ఏ తో కలవలేదు. వారు మాత్రం ఈ దేశానికి వచ్చిన వలసవాదులు. అన్నీ వారే మన మధ్య కులాల చిచ్చు పెట్టారని అర్థమవుతున్నది. కాబట్టి అందరం బీసీ, ఎస్సీ, ఎస్టీలు కలసి రాజ్యాధికారం అంతిమ లక్ష్యంగా కలసి పని చేసి సాధించుకోవాలి.



**తాడిశెట్టి క్రాంతి కుమార్**
**తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్**
**బీసీ రాజకీయ వేదిక రాష్ట్ర కన్వీనర్**

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన నిమ్స్ అధికారి మార్త రమేష్
- నయనానందకరంగా సాగిన వేడుకలు



**వరంగల్ వాయిస్, గీసుగొండ :** మండలంలోని ఎలుకుర్తి హవేలి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం నయనానందకరంగా సాగింది. యేటా మాఘ శుద్ధ పౌర్ణమి రోజు ఇక్కడ స్వామివారి కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈసారి స్వామివారి కళ్యాణాన్ని బుధవారం ఎలుకుర్తి, ఆరేపల్లి గ్రామస్థుల సమక్షంలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి పరిపాలనాధికారిగా పనిచేస్తున్న ఎలుకుర్తి గ్రామానికి చెందిన డాక్టర్ మార్త రమేష్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పురోహితులు పురుషోత్తమాచారి, సతీష్ రాజు ఆధ్వర్యంలో హోమం, పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ మార్త రమేష్ మాట్లాడుతూ.. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇరు గ్రామాల ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని ఆ దేవదేవుడిని వేడుకున్నానన్నారు. వేడుకలను తనివితీరా తిలకించేందుకు ఎలుకుర్తితో పాటు ఆరెపల్లి గ్రామం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, దుకిర రమేష్ బాబుతో పాటు ఇరు గ్రామాల ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కూలడం ఖాయం

- 25మంది ఎమ్మెల్యేలు ఒక్కటయ్యారు
- ప్రభుత్వంలో అసమ్మతి పెరుగుతోంది
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ప్రభుత్వంలో అసమ్మతి పెరుగుతోంది.. 25 మంది ఎమ్మెల్యేలు ఒకటయ్యారు.. ఇది కూలిపోడానికి మొదటి సంకేతమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వాఖ్యలు చేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెలదీస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశానికి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల్లో మన పార్టీ గెలవబోతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డులు ఎటు పోయాయని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామ సభలు పెట్టి అలుజడలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇన్ని రోజులు చేసినా సర్వేలు ఉత్తవేనా.. ఇదేనా ప్రజాపాలన అంటూ ప్రశ్నించారు. కనీసం రైతులకు నీళ్లు ఇచ్చే దిక్కు లేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటం ఖాయమన్నారు. ఒక్క అభివృద్ధి పని చేయని కాంగ్రెస్ కుప్పకూలి పోతుందన్నారు. సర్పంచులకు బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. వారికి ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. 'మీ బిల్లులు క్లియర్ చేయడం నా బాధ్యత' అంటూ హామీ ఇచ్చారు. కర్కాల బ్రిడ్జి ఎందుకు ఆగిపోయిందన్నారు. తొర్రురులో 100 పడకల ఆసుపత్రి ఎటు పోయిందని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్టు, న్యూట్రిషియన్ కిట్టు ఎటు పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ను ప్రక్షాళన చేయాలి

**జేఎన్టీయూహెచ్ జేఏసీ**
**మంత్రి కొండా సురేఖకు వినతి**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ను ప్రక్షాళన చేయాలని జేఎన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల భిక్షపతి, సలహాదారులు ఎలగొండ రాజయ్య కోరారు. ఈ మేరకు గురువారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను తెలంగాణ సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ లో ఉన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోయారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలో ఇప్పటికీ ఆంధ్ర ఉద్యోగుల ఆధిపత్యం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏడేళ్ళుగా ప్రాజెక్టులకు శాస్త్రీయ సలహా కమిటీ లేదన్నారు. గత ప్రభుత్వ హయంలో కీలక స్థానాల్లో విధులు నిర్వహించిన వారు ఉద్యోగ విరమణ పొందినప్పటికీ అవే పోస్టుల్లో కొనసాగుతూ లక్షల్లో జీతాలు, ప్రమోషన్లు పొందుతూ ఆసంస్థను రిటైర్మెంట్ ఉద్యోగుల జల్సా ప్రదేశంగా మార్చారన్నారు. సంస్థ వెబ్ సైట్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యడం లేదని ఆరోపించారు. సంస్థలో జరిగే అభివృద్ధి పనులపై అధికారుల నుంచి వచ్చిన సిఫార్సులను సైతం లెక్క చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు సంబంధించి నోటిఫికెషన్స్ వెయ్యడం, దరఖాస్తు దారులకు ఎలాంటి సమాచారం లేకుండా రద్దు చేసి దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులను ప్రాంతీయ బేదంతో మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ మంత్రి కొండా సురేఖకు వివరించారు. మంత్రి ఆయా ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ప్రత్యేక దృష్టి పెడితే తప్ప పూర్తి స్థాయిలో సమస్యలన్నీ పరిష్కారం కావన్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి కొండా సురేఖ ఈపీటీఆర్ఐ సంస్థకు సంబంధించిన సమస్యలను తానే స్వయంగా పర్యటించి పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ జేఏసీ సలహాదారులు ఎలగొండ రాజయ్య, డాక్టర్ శ్రీకాంత్ పటేల్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు పి.సుకుమార్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com